ఇంటర్నెట్ షట్‌డౌన్

ఇంటర్నెట్ షట్‌డౌన్ జాబితాను డిజిటల్ హక్కుల సంస్థ యాక్సెస్ నౌ ఫిబ్రవరి 24న విడుదల చేసింది. దీనిలో మయన్మార్ (సైనిక ప్రభుత్వం) 85 షట్‌డౌన్లతో మొదటి స్థానంలో నిలువగా భారత్ 84 షట్‌డౌన్లతో రెండో స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా పాకిస్థాన్ 21, రష్యా 19, ఉక్రెయిన్ 7 షట్‌డౌన్లతో నిలిచాయి. అయితే ప్రజాస్వామ్య దేశాల పరంగా చూసుకుంటే భారత్ వరుసగా ఆరో ఏడాది మొదటి స్థానంలో నిలిచింది. భారతదేశంలో అత్యధిక షట్‌డౌన్లు మణిపూర్‌లో 21 సార్లు చేశారు. తర్వాత హర్యానా 12, జమ్మూ కశ్మీర్ 12 సార్లు చేశారు.

విశ్వ రాజ్‌కుమార్

పుదుచ్చేరిలోని మనకుల వినయ్‌గర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థి విశ్వ రాజ్‌కుమార్ (20 ఏండ్లు) ప్రపంచ జూపకశక్తి లీగ్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 21న జరిగిన ఈ పోటీల్లో కేవలం 13.50 సెకన్లలో 80 అంకెలను జ్ఞప్తికి తెచ్చుకొని సహ పోటీదారులను ఓడించాడు. ఇందులో యాదృచ్ఛికంగా తెరపై ప్రదర్శించిన 80 అంకెలను వీలైనంత త్వరగా గుర్తుకు తెచ్చుకోవాలి. వాటిని 100 శాతం కచ్చితత్వంతో రీకాల్ షీట్‌లో నమోదు చేయాలి. రాజ్‌కుమార్ ఈ లక్ష్యాన్ని రికార్డు వేగంతో పూర్తి చేశాడు. దీంతో పాటు 30 చిత్రాలను కేవలం 8.40 సెకన్లలో గుర్తు చేశాడు.

nipuna
Every Wednesday Free Supplement
05.
19 మార్చి 2025
పేజీలు 8

స్వప్నం.. సఫలం

గ్రూప్స్ సాధించాలనేది వారి కల.. అందుకు కష్టపడ్డారు.. కష్టాలను ఎదుర్కొన్నారు.. స్వప్నాన్ని సఫలం చేసుకొని విజేతలుగా నిలిచారు. తాజాగా వెలువడిన గ్రూప్-2 ఫలితాల్లో ర్యాంకులు కొల్లగొట్టారు. మాకు అందుబాటులోకి వచ్చిన ర్యాంకర్ల మనోగతం నిపుణ పాఠకుల కోసం అందిస్తున్నాం..

తొలి ప్రయత్నంలో గెలుపు

కుటుంబ నేపథ్యం, చదువు

నాన్న నారు రమణారెడ్డి ఉద్యోగ సర్వీస్ అంతా తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా కోదాడలోని కేజీబీవీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అమ్మ గృహిణి. అక్క బీటెక్ పూర్తి చేసింది.

1, 2 తరగతులు ఖమ్మం సెంటరీ పాఠశాలలో, 3 నుంచి 7 వరకు ఖమ్మం కేంద్రీయ విద్యాలయం, 10 విజయవాడ నలంద విద్యానికేతన్, ఇంటర్మీడియట్ చైతన్య జూనియర్ కళాశాలలో చదివాను. బీటెక్ సీఎస్ఈ (68 శాతం)తో తాడేపల్లిగూడెంలోని నిట్‌లో పూర్తి చేశాను.

గ్రూప్స్ వైపు రావడానికి కారణం

ప్రభుత్వ ఉద్యోగంతోనే ప్రజలకు సేవ చేసేందుకు ఎక్కువగా అవకాశం లభిస్తుంది. అందుకే పోటీ పరీక్షలను ఎంచుకున్నాను. నాన్నే నాకు ప్రేరణ. ఆయన కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించి ప్రిన్సిపాల్‌గా వేలమంది విద్యార్థులకు సేవ లందిస్తున్నారు. ఆయన నుంచి కష్టపడే తత్వాన్ని, క్రమశిక్షణను అలవర్చుకోవడం వల్లే ఈ విజయం సాధ్యమైంది. ఈ విజయం స్ఫూర్తితో సివిల్స్‌కు ప్రిపేరవుతాను.

1వ ర్యాంక్

శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అయితీరుతుంది అనే సూక్తిని ఒంటపట్టించుకున్నాడు. అందుకు తగ్గట్లు క్రమించాడు. మొదటి ప్రయత్నంలోనే గట్టిగా కొట్టాలన్నట్లు మొదటి ప్రయత్నంలో గ్రూప్-2 స్టేట్ టాపర్ (447.088)గా నిలిచాడు. అతడే సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన నారు వెంకట హరవర్ధన్ రెడ్డి. విజయ పరంపర అతడి మాటల్లో తెలుసుకుందాం..

ప్రిపరేషన్ ఎలా సాగింది

తొలి ప్రయత్నంలోనే విజయం సాధించడం ఆనందంగా ఉంది. గ్రూప్-1, 2లకు ఒకేసారి ప్రిపరేయ్యాను. ఈ పరీక్షలు వెంట వెంటనే నిర్వహిస్తారనే అంచనాతో గ్రూప్-2 పై ఎక్కువ దృష్టి సారించాను. రోజుకు దాదాపు 11 గంటలు చదివాను. తెలుగు అకాడమీ, ఎస్‌సీఈఆర్టీ, ఎస్‌సీఈఆర్‌టీ పుస్తకాలు అనుసరించాను. తెలంగాణ ఉద్యమ చరిత్ర (వీ ప్రకాష్) చదివాను. ఇండియన్ హిస్టరీకి సింహానియా పుస్తకం, పైన్స్ అండ్ టెక్నాలజీకి ఎస్‌సీఈఆర్టీ తెలువరించిన పుస్తకాలు, ఎకనామిక్ సర్వే, బడ్జెట్, ప్రామాణిక ఆర్థిక నివేదికలు, తెలంగాణ ఆర్థిక ముఖచిత్రం, తెలంగాణ బడ్జెట్ ప్రభుత్వ అధికార వెబ్‌సైట్ నుంచి సమాచారాన్ని సేకరించాను. వీటిని రెండు నెలలు గ్రూప్-2 సిలబస్‌పై తయారు చేసుకున్న నోట్స్ మాత్రమే చదివాను. డీగ్రీ పూర్తి చేసిన తర్వాత పోటీ పరీక్షలకు వెలువరించిన నోటిఫికేషన్ ఇది.

ఉద్యోగార్థులకు సూచనలు, సలహాలు

ఒకేసారి అన్ని పరీక్షలపై శ్రద్ధ పెట్టకుండా ఒకే పరీక్షపై కేంద్రీకరిస్తే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయి. పోటీ పరీక్షల సిలబస్‌కు సంబంధించి పుస్తకాలన్నింటిని చదివినప్పటికీ.. వాటిలోని ముఖ్యమైన అంశాలపై సొంత నోట్స్ రాసుకుని రివిజన్ చేయాలి. దీంతోపాటు గత పోటీ పరీక్షల పేపర్లలోని అంశాలను కూడా చదవాలి. నిర్దిష్ట ప్రణాళికతో మానసిక ఒత్తిడికి గురికాకుండా ఏకాగ్రతతో చదివితే విజయం సాధించడం పెద్ద కష్టమేమీ కాదు.

నారపరాజు హరికిషన్ రావు, కోదాడ

ఆరు ఉద్యోగాలు.. టాప్-4 లోపే ర్యాంకులు

నేపథ్యం

మాది సంగారెడ్డి జిల్లా, సిర్గాపూర్ మండలంలోని ఉజులంపాడు గ్రామం. నాన్న పండరీనాథరావు వ్యవసాయం చేస్తారు. అమ్మ కమలమ్మ అంగన్‌వాడీ టీచర్. అన్న వ్యవసాయం, తమ్ముడు వ్యవసాయశాఖలో ఏఈవోగా పనిచేస్తున్నారు. భార్య మనీషా గృహిణి. కూతురు మనస్విని, కొడుకు మహేశ్వర్.

విద్యాభ్యాసం

ఒకటి నుంచి ఐదు వరకు మా స్వగ్రామంలో, ఆరో తరగతి నుంచి నుంచి డిగ్రీ వరకు నారాయణ్‌ఖేడ్‌లో చదివాను. హైదరాబాద్‌లోని వీవీ కళాశాలలో ఆర్థికశాస్త్రంలో బీఎస్ చేసి గోల్డ్ మెడల్ సాధించాను. 2012లో బీఎస్ అనంతరం రెండేండ్లు పైవేటు లెక్చరర్‌గా పనిచేశాను. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోటీ పరీక్షలపై దృష్టి పెట్టాను.

4వ ర్యాంక్

గ్రూప్-2 2016లో రాష్ట్ర స్థాయి మూడో ర్యాంక్, 2017 గురుకుల పరీక్షల్లో టీజీటీ రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్, వీజీటీ రాష్ట్ర స్థాయి రెండో ర్యాంక్, 2025 జూనియర్ లెక్చరర్ రాష్ట్ర స్థాయి నాలుగో ర్యాంక్, తాజాగా గ్రూప్-2లో రాష్ట్ర స్థాయి మూడో ర్యాంక్, జోనల్ స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించాడు. ఏ పోటీ పరీక్ష రాసినా నాలుగు లోపే ర్యాంకులతో పరంగా ఆరు ఉద్యోగాలు సంపాదించి శభాష్ అని అనిపించుకుంటున్నాడు శ్రీరాదార్ మనోహర్ రావు. విజయప్రస్థానం ఆయన మాటల్లో తెలుసుకుందాం..

ప్రిపరేషన్

టీచర్‌గా విధులు నిర్వహిస్తూనే సాయంత్రం, రోజుకు నాలుగు గంటలు చదివాను. నోటిఫికేషన్ వెలువడినాక ఆరునెలలు సెలవు పెట్టి హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌లో నాగార్జున కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకున్నాను.

చదివిన బుక్స్

ఇతర కాంపిటీషన్ బుక్స్‌తో పాటు తెలంగాణ ఉద్యమానికి సంబంధించి వి. ప్రకాశ్ సార్ బుక్స్ చదివాను. దీనిలో నుంచి సుమారు 140 నుంచి 150 వరకు ప్రశ్నలు వచ్చాయి.

అలా ప్రిపేరై రెండుసార్లు గ్రూప్-2 రాశాను. 2016లో మొదటిసారి రాయగా రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్, తాజాగా మళ్లీ రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్, జోనల్‌స్థాయిలో మొదటి ర్యాంక్ వచ్చింది.

నాన్న కోరికతో

ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని నాన్నకు కోరిక ఉండేది. కోచింగ్ సెంటర్‌లో నాగార్జున సార్ ప్రేరణతో ఉద్యోగం సాధించాలని గ్రూప్స్‌వైపు అడుగువెట్టాను. గ్రూప్-1 సాధించడమే లక్ష్యం.

నా సలహా

నోటిఫికేషన్లతో పనిలేకుండా రోజూ కనీసం రెండు గంటలు చదవాలి. పోటీపరీక్షల సిలబస్‌పై పూర్తి అవగాహన ఉండాలి. పాత ప్రశ్నపత్రాల్లోని ప్రశ్నల సరళిని పరిశీలించాలి. సమయం వృథా చేయొద్దు. సోషల్ మీడియాను అవసరమైన మేరకే ఉపయోగించాలి. నోటిఫికేషన్లు విడుదలైనప్పుడు రోజూ కనీసం 8 గంటలు చదివితే మంచి ఫలితం ఉంటుంది.

రమేశ్, కొల్చారం

తల్లిదండ్రుల కష్టం చూసి ఉద్యోగం సాధించి

నేపథ్యం

మాది మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామం. తండ్రి మేకల రమణయ్య, తల్లి రమణమ్మ. వ్యవసాయం చేస్తూ నన్ను, అన్నను చదివించారు. 1 నుంచి 10 వరకు ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, ఇంటర్ ఖమ్మం ఎక్సలెంట్ కాలేజీ, బీటెక్ హైదరాబాద్ ఎంఎల్ఆర్ కాలేజీలో చదివాను.

9వ ర్యాంక్

తల్లిదండ్రుల కష్టం చూసి ప్రభుత్వ ఉద్యోగం చేయాలనుకున్నాడు. కష్టపడి చదివి గ్రూప్-2లో స్టేట్ 9వ ర్యాంక్ సాధించాడు ఉపేందర్. ఆ వివరాలు అతడి మాటల్లో..

ఇలా చదివాను

గ్రూప్-2 కోసం ఐదు సంవత్సరాల నుంచి ప్రిపేరవుతున్నాను. రోజూ 10 నుంచి 12 గంటల వరకు చదివాను. ఫస్ట్ అటెంప్ట్‌లోనే ర్యాంకు సాధించాను. 2024లో గ్రూప్-4లో ర్యాంక్ సాధించి జూనియర్ అసిస్టెంట్‌గా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాను. గతంలో అగ్నిమాపక శాఖలో ఫైర్‌మ్యాన్ ఉద్యోగం కూడా వచ్చింది. అన్న గోపీ కూడా ఫుట్‌వేర్‌లో కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తున్నాడు.

గ్రూప్స్ వైపు రావడానికి కారణం

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అన్నయ్య, స్నేహితుల ప్రోత్సాహంతోనే గ్రూప్స్ వైపు వచ్చాను. చిన్నప్పటి నుంచే ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఆశయం పెట్టుకున్నాను.

సలహాలు, సూచనలు

గ్రూప్స్ పరీక్షలను ప్రిపేరయ్యేవారు చదివిన కొంత సమయంలో ఏకాగ్రతతో క్వాలిటీ ఆఫ్ స్టడీ చేయాలి. టెక్స్ట్‌బుక్స్ ఎక్కువగా ఫాలో కావాలి. ప్రతి అంశం సొంత నోట్స్‌లో రాసుకోవాలి. రోజూ దినపత్రికలు చదవాలి. రోజుకు 10 నుంచి 12 గంటల వరకు చదవాలి.

సంపాపాల ఉపేందర్ రావు, డోర్నకల్

కోచింగ్ లేకుండానే

నేపథ్యం

మాది యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీ. తల్లిదండ్రులు మోహన్ రెడ్డి, స్వరాజ్యం. ఇంటి వద్దే కిరణా షాపు నడిపిస్తుంటారు. మోత్కూరులో పదో తరగతి, హైదరాబాద్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేశాను. సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఏడాదికి రూ. 4 లక్షల ప్యాకేజీతో ఉద్యోగంలో చేరాను. అయినా మొదటి నుంచీ ప్రజా సేవ చేయాలనే సంకల్పం బలంగా ఉంది. ఎలాగైనా సర్కారు కొలువు సాధించి పబ్లిక్ సర్వీస్ చేయాలని సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి పోటీ పరీక్షలను సన్నద్ధమయ్యాను.

గ్రూప్-4లో యాదాద్రి భువనగిరి జిల్లా ర్యాంక్ సాధించాను. జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాను. నాతోపాటు మా చెల్లి సాయిప్రియారెడ్డి కూడా గ్రూప్-4లో జాబ్ సంపాదించి మోత్కూరు మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్‌గా పనిచేస్తుంది. అయినా ఇంకా ఉన్నతోద్యగం చేయాలనే లక్ష్యంతో తొలి ప్రయత్నంలోనే గ్రూప్-2కి ఎంపిక య్యాను. అలాగే గ్రూప్-1లో 446 మార్కులు వచ్చాయి. డిప్యూటీ కలెక్టర్ కావడమే నా జీవిత లక్ష్యం.

11వ ర్యాంక్

ఎలాంటి కోచింగ్ తీసుకోలేదు. హాస్టల్‌లో ఉండి సొంతంగా ప్రిపేరయ్యాడు. ఇంటర్నెట్‌ద్వారా అనేక విషయాల్లో అప్‌డేట్ చేసుకున్నాడు. ప్రాక్టీస్ టెస్టులు ఎక్కువగా రాసి గ్రూప్-2లో 11వ ర్యాంక్ సాధించాడు. అతడే యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరుకు చెందిన గుర్రాల సాయికృష్ణారెడ్డి. విజయ విశేషాలు ఆయన మాటల్లో తెలుసుకుందాం.

ప్రిపరేషన్

హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో నాలుగేండ్లు ఉండి పరీక్షలకు సిద్ధమయ్యాను. ఎలాంటి కోచింగ్ తీసుకోలేదు. స్టడీ హాల్‌కు వెళ్లి చదివాను. రోజూ 10 గంటలు చదివాను. ప్రత్యేకంగా షెడ్యూల్ రూపొందించుకొని దాన్ని అనుసరిస్తూ ప్రిపేరయ్యాను. ఉదయం 8 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 7.30 వరకు, రాత్రి 8.30 నుంచి 10 వరకు చదవాలని టైమ్ టేబుల్ పెట్టుకుని చదివాను. అందుబాటులో లేనివి, సందేహం ఉన్న వాటితోపాటు అనేక విషయాలను గూగుల్‌లో సెర్చ్ చేసి నివృత్తి చేసుకునేవాడిని. చదువుకు గూగుల్‌తోపాటు సోషల్ మీడియా ఎంతో ఉపకరించింది. రోజూ ప్రాక్టీస్ టెస్ట్‌లు ఎక్కువగా రాశాను.

సలహా

ఎవరైనా లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే సాధించే వరకు ప్రయత్నం చేయాలి. కష్టపడి లక్ష్య సాధన దిశగా కృషి చేస్తే ఏదైనా సాధ్యమే.

పున్న శ్రీకాంత్, యాదాద్రి భువనగిరి

సివిల్స్‌ను తలిచి.. గ్రూప్స్ గెలిచి

కుటుంబ నేపథ్యం

మాది సిద్దిపేట జిల్లా, కొండపాక మండలం, సిరిసినగండ్ల గ్రామం. అమ్మ సుజాత గృహిణి. నాన్న శ్రీనివాస్‌రెడ్డి సివిల్ కాంట్రాక్టర్. అన్న యూఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.

విద్యాభ్యాసం?

ఏడో తరగతి వరకు సిద్దిపేటలో, 10వ తరగతి, ఇంటర్ హైదరాబాద్‌లోని పైవేట్ విద్యాసంస్థల్లో, 2019లో బీటెక్ డిల్లీలో పూర్తి చేశాను.

ప్రిపరేషన్ ఎలా సాగింది?

బీటెక్ పూర్తయ్యాక రెండేళ్లు ఉద్యోగం చేశాను. సంతృప్తి లేక బాజ్ వదిలేసి సివిల్స్ కోసం ఇంటి బట్టే సన్నద్ధమయ్యాను. 2021, 2022లో సివిల్స్ రాసినప్పటికీ ఫలితం దక్కలేదు. 2023లో తిరిగి ఐటీ జాబ్‌లో చేరాలనుకున్నాను. పడిన కష్టమంతా వృథా అవుతుందని భావించి ఆలోచన మార్చుకున్నాను. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గ్రూప్-2కు ప్రిపేరయ్యాను. రోజూ 8-10 గంటలు, పరీక్ష సమయంలో 14 గంటలు చదివాను. యూపీఎస్సీ బుక్స్ పైనే ఎక్కువ ఆధారపడ్డాను. సివిక్ సెంటర్‌లో రాసిన టెస్ట్ సిరీస్‌లు ఎంతో ప్లస్ అయ్యాయి. గ్రూప్-2లో 444.754, గ్రూప్-1లో 461.5 మార్కులు వచ్చాయి. గ్రూప్-3లోనూ 317 మార్కులతో 23వ ర్యాంకు దక్కించుకున్నాను. నా కష్టమే నాకు ఆనందాన్ని తెచ్చిపెట్టింది.

మీ విజయంలో ఆన్‌లైన్ శిక్షణ పాత్ర?

వాట్సాప్, ఇన్‌స్టా చూడటం పూర్తిగా నిషేధించాను. గతంలో సక్సెస్ పొందినవారు పేర్ చేసిన సలహాలు, సూచనలు 'టెలిగ్రామ్' మెస్సేజింగ్ యాప్‌లో చూసి ఫాలో అయ్యాను. ఐఏఎస్ అఖిల్ బుద్ధి షేర్ చేసిన విషయాలు ఎంతో ఉపయుక్తమయ్యాయి. మెళకువలు అందించి విజయాన్ని పరిచయం చేస్తారాయన.

2వ ర్యాంక్

సాఫ్ట్‌వేర్ కొలువుపై సంతృప్తి చెందలేదు. ఉన్నత ప్రభుత్వ ఉద్యోగమైతే నలుగురికి సేవ చేయొచ్చనుకున్నాను. అందుకోసం రెండు సార్లు సివిల్స్ రాసినా అర్హత్ను కలిసి రాలేదు. ఆ నిరుత్సాహంలో మొదటి అటెంప్ట్‌లోనే గ్రూప్-3తో 23వ ర్యాంక్ సాధించాడు. గ్రూప్-2లో రెండో ర్యాంకు. పదేండ్ల కష్టం ఫలించి ఏపనీ లేకుండా.. ప్రశ్నపత్రం దక్కిన వడ్డకొండ సచిన్. 'నిపుణ' ప్రతినిధితో తీరుతుందంటాడు సిద్ధిపేటకు చెందిన అయిన విజయగాథ వివరాలు ఇలా...

ఎక్కువ స్కోర్ చేసిన పేపర్?

ఒక్కో పేపర్‌లో వందపైనే స్కోర్ చేశాను. జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ (పేపర్-1)లో 107, హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ (పేపర్-2)లో 120, ఎకనామిక్స్ అండ్ డెవలప్‌మెంట్ (పేపర్-3)లో 113, తెలంగాణ మూవ్‌మెంట్, స్టేట్ ఫార్మేషన్ (పేపర్-4)లో 104 మార్కులు సాధించాను.

ఎవరు స్ఫూర్తి, ఒత్తిడికి పరిష్కారం?

ప్రత్యేకించి నాకు నేనే స్ఫూర్తి పొందాను. రిటైర్డ్ టీచర్ అయిన తాత వెంకటరెడ్డి ప్రభుత్వ సర్వీసులో పని చేయాలని ప్రోత్సహించేవారు. ఆ మాటలే నన్ను ఇక్కడి వరకు నడిపించాయి. యోగాతో ఒత్తిడిని దూరం చేశాను.

ఏ సర్వీసు వచ్చే అవకాశముంది, భవిష్యత్ లక్ష్యాలు?

డిప్యూటీ తహసీల్దారు, సబ్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రావొచ్చు. ఇందులో ఏదో ఒకటి ఎంచుకుంటాను. ఉద్యోగం చేస్తూనే సివిల్స్ ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తాను.

సక్సెస్ రావాలంటే..

స్థిరమైన హార్డ్‌వర్క్ చేయడం ప్రధానం. కనీసం రోజూ 10 గంటలు చదవాలి. జాబ్ వస్తుందా.. రాదా అని ఆలోచించొద్దు. మనం అనుకున్నదానిపై ఫోకస్ పెట్టాలి. అప్పుడే ఫలితం తలుపు తడుతుంది.

సురేంద్ర బండారు

సివిల్స్ నెరవేరలేదు.. లక్ష్యం వీడలేదు

నేపథ్యం

మాది జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రం. నాన్న మల్లారెడ్డి, అమ్మ అరుణ. సోదరి నవిత గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తుంది. మాది వ్యవసాయ కుటుంబం. 10వ తరగతి సొంతూరు ప్రభుత్వ పాఠశాలలో చదివాను. ఏపీఆర్‌జేసీ నిమ్మకూరులో ఇంటర్ పూర్తి చేశాను. ఇబ్రహీంపట్నంలో శ్రీఇందు కళాశాలలో బీటెక్ చదివాను. 2014లో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోగా ఎంపికయ్యాను. సివిల్స్ సాధించాలన్నదే నా చిరకాల స్వప్నం. పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం చేస్తూనే చదివాను. 2018లో సివిల్స్ మెయిన్స్, గ్రూప్-2, ఎస్సై కొద్ది మార్కులతో మిస్సయ్యాను. 2019లో ఆర్ఆర్‌బీలో ఉద్యోగం సంపాదించాను. 2021లో వివాహం జరిగింది. 2022లో గ్రూప్-1 నోటిఫికేషన్ వచ్చింది. రెండున్నరేళ్ల కుటుంబాన్ని వదిలి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో హాస్టల్‌లో ఉండి ప్రిపరేయ్యాను. దీంతో పాటు గ్రూప్-2 కూడా రాశాను. గ్రూప్-1లో 467 మార్కులు వచ్చాయి. గ్రూప్-2లో 8వ వచ్చింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో

మాది మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం. అమ్మానాన్న వ్యవసాయం చేస్తూ నన్ను, సోదరిని చదివించారు. మమ్మల్ని ఉన్నత స్థానాల్లో చూడాలన్నదే వారి కోరిక. అందుకు వారు ముమ్మల్ని ఎంతో ప్రోత్సహించారు. మాకోసం వారి పడిన కష్టం చూసి వారి కల నెరవేర్చాలనే తపనతో కష్టపడి చదివాను. భార్య సుష్మ కూడా ఎంతో సహకారం అందించింది.

ప్రిపరేషన్

రోజూ ఎనిమిది గంటలు చదివాను ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను విభజించుకుని దానికి అనుకూలంగా చదివాను. ట్రెడింగ్‌లో స్వీడ్, మంచి రాత కోసం రెండు సంవత్సరాలు బాగా ప్రాక్టీస్ చేశాను. స్నేహితులతో చర్చించేవాడిని. ఫ్రెండ్స్ ఒకరి పేపర్ ఒకరు కరెక్షన్ చేసుకుంటూ దేనిలో ఎక్కడ పొరపాట్లు దొర్లుతున్నాయో తెలుసుకునేవాళ్లం. ప్రతి సబ్జెక్టుకు మార్కెట్లో అందుబాటులో ఉన్న పుస్తకాలు, తెలుగు అకాడమీ, అంబేద్కర్ యూనివర్సిటీ పుస్తకాలు తీసుకుని షార్ట్‌నోట్స్ ప్రిపేర్ చేసుకున్నాను. నాలుగుసార్లు రివిజన్ చేసేవాళ్లం. వారంలో ఆరు రోజులు చదివాను. ఆదివారం సెలవు తీసుకునేవాడిని. ఏ సబ్జెక్టులో కూడా గ్యాప్ ఉండనిచ్చేవాడిని కాదు. ఒత్తిడి అనిపిస్తే పది నిమిషాలు ధ్యానం, యోగా చేశాను. సివిల్స్ సాధించాలన్న లక్ష్యం వయసు కారణంగా ఆ ఆవకాశం లేకుండాపోయింది. ఆ కల గ్రూప్-1 ద్వారా నుంచి అయినా నెరవేర్చుకుంటాను.

8వ ర్యాంక్

చిన్న పట్టి నుంచి సివిల్స్ సాధించాలనేది లక్ష్యంగా నిర్ణయించుకున్నాడు. అందుకు తగ్గట్లు కృషి చేశాడు. ఒకసారి రాయగా మిస్సయ్యింది. తర్వాత వయసు కారణంగా ఇది సాధ్యం కాకపోవడంతో గ్రూప్స్ సాధించి ఆ లక్ష్యాన్ని నెరవేర్చాలని నిర్ణయించుకున్నాడు. అందుకు గ్రూప్-2లో రెండో ర్యాంక్ సాధించాడు. గ్రూప్-1లో 467 మార్కులు వచ్చాడు. గ్రూప్-1లో 8వ ర్యాంక్ సాధించాడు. అతడే చిమ్మల లాజార్ ఫ్రెడ్డి. అతడి విజయం అతడి మాటల్లో..

కసి, కృషి ఉండాలి

ప్రతి ఒక్కరూ జీవితంలో అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే చిన్నప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవడం అలవాటు చేసుకోవాలి. లక్ష్యాన్ని ఎలాగైనా సాధించాలన్న కసి, కృషి ఉండాలి. సివిల్స్‌కు ప్రిపరయ్యేవారు సిలబస్‌ను అర్థం చేసుకోవాలి. సొంతంగా నోట్స్ రాసుకోవాలి. చిన్న చిన్న పదాలను విభజించి వాటితో సమాజాన్ని సరి చేసి చూడాలి. అది సమాజంపై సూక్ష్మమైన అవగాహన ఏర్పడి సివిల్స్ సాధించేందుకు దోహదపడుతుంది.

తేలుకంటి మురళి, బచ్చన్నపేట